# చోరీ కేసులలో నిందితుడికి రిమాండ్



గుమ్మడిదల మండలం ,నవంబర్11(వుదయం ప్రతినిధి): గుమ్మడిదలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు కటకటాల వెనక్కి పంపారు. కేసుకు సంబంధించిన వివరాలను జిన్నారం సీఐ సుధీర్ కుమార్ మీడియా సమావేశంలో సోమవారం వెల్లడించారు. చార్మినార్ కు చెందిన హమీద్ సయ్యద్ (42) కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అడ్డదారిలో డబ్బు సంపాదించాలని వరుస దొంగతనాలకు స్కెచ్ వేశాడు. ఈనెల మూడవ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకు గుమ్మడిదల గ్రామానికి చెందిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఇంట్లో కుటుంబ సభ్యులు తాళం వేసి బంధువుల ఇంటికి పూజకు వెళ్లారు. గమనించిన హమీద్ సయ్యద్ చోరీకి పల్పడ్డాడు. ఇంట్లో చోరీ జరిగిందని తెలుసుకున్న బాధితులు గుమ్మడిదల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ మున్యా నాయక్ కిషోర్ పీసీ టీం లు గా ఏర్పడి వారం రోజులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సిసిటీవీ కెమెరాల ద్వారా నిందితుడు హమీద్ సయ్యద్ చోరీకి పాల్పడ్డాడని నిర్ధారించి కేసు చేదించారు. కాగా హమీద్ సయ్యద్ వ్యవహారం పై లోతుగా విచారించిన పోలీసులు మరిన్ని నిజాలు వెలుగు చూశారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో సుమారు 150 నుంచి 200 వరకు హమీద్ సయ్యద్ దొంగతనాలకు పాల్పడ్డట్లుగా రికార్డులను బయటపెట్టారు. హైదరాబాద్ కమిషనరేట్లో 56 సైబరాబాద్ కమిషనరేట్లో 22 రాచకొండ కమిషనరేట్లో 9 అదిలాబాద్ జిల్లాలో 10 కరీంనగర్ జిల్లాలో 8 సంగారెడ్డి జిల్లాలో 7 నిజాంబాద్ జిల్లాలో 5 వరంగల్ జిల్లాలో 2 సిద్దిపేట జిల్లాలో 1 మెదక్ జిల్లాలో 1 చొప్పున కేసులు నమోదు చేశారు. కేసును చేదించిన పోలీసు అధికారులను సిబ్బందిని సుధీర్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ కాలేజీలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ వుదయం ప్రతినిధి, సోమవారం మైనార్టీ సంక్షేమ దినోత్సవం ప్రభుత్వం నిర్వహించింది.భారతరత్న మౌలానా అబ్దుల్ కలం ఆజాద్ జయంతి పురస్కరించుకున్న మైనార్టీ కాలేజీ స్టూడెంట్లు విద్య క్రీడల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ ప్రిన్సిపాల్ స్వప్న మాట్లాడుతూ.. పట్టణం యువతి యువకులను క్రీడారంగంలో రాణించడానికి ప్రత్యేకమైనటువంటి పాలసీని తీసుకుచ్చిన వారిని అభివృద్ధి పరుస్తామని అన్నారు.క్రీడాలు మానసిక ఉల్లాసానికి యువత కు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని అందుకు తల్లిదండ్రులను సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎస్సై ఉమా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా వార్డు కౌన్సిలర్ ఫర్విన్ సుల్తాన్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాస పురాణ ప్రవచనం

## శృంగేరి ఆస్థాన పండితులు బాచంపల్లి.సంతోష్ శాస్త్రి



ధర్మపురి నవంబర్ 11(వుదయం విలేకరి): కార్తీక మాసం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమ వారం శ్రీలక్ష్మి నరసింహా స్వామీ దేవస్థానంలో శేషప్ప కళావేదిక పై శృంగేరి ఆస్థాన పండితులు బ్రహ్మశ్రీ డా. బాచంపల్లి సంతోష్ శాస్త్రి చే కార్తీక మాస పురాణ ప్రవచనం నిర్వహించారు.పురాణ ప్రవచనం అనంతరం దేవస్థానం పక్షాన కార్యనిర్వహణా ధికారి సంకటాల శ్రీనివాస్ సంతోష్ శాస్త్రిని శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమములో సూపరింటెం డెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల సంతోష్ కుమార్, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మైనారిటీ జూనియర్ కళాశాలలో జాతీయ విద్యాదినోత్సవ వేడుక లు



ధర్మపురి నవంబర్ 11(వుదయం విలేకరి): జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మైనారిటీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కాళ్ల.లక్ష్మి ఆధ్వర్యంలో అబుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు.విద్యతోనే క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వ వికానం అలవడు తుందని తెలిపారు.

ఆయన చేసిన సేవలు కొనియాడారు.విద్యార్థులు వివిధ సాంస్క తిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్,ముస్లింమత పెద్దలు, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ దినోత్సవ వేడుకలు



ధర్మపురి నవంబర్ 11(వుదయం విలేకరి): పట్టణంలో సోమవారం గాంధీ విగ్రహం వద్ద ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జన్మదిన సందర్బంగా,జాతీయ మైనారిటీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.అజాద్ సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ,మాజీ అధ్యక్షులు జహంగీర్ మాజీ కో ఆప్షన్ సయ్యద్ ఆసిఫ్ వాక్ఫ్ బోర్డు మెంబెర్ షబ్బీర్ ఏఎంసి డైరెక్టర్ రఫియుద్దీన్,ఇక్రమ్, ఇఫ్టికర్ సెహబాజ్ సత్యనారాయణ, రాజేందర్,గణేష్ ,మసూద్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో నఖిలీలను అరికట్టాలి



మహబూబాబాద్ జిల్లా /(వుదయం ప్రతినిధి) జిల్లాలో ఇటీవల కొంతమంది కనీసం సంస్థ ఐడీ కార్డు,అక్రిడిటేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ స్టికర్లు అంటించుకొని,ప్రజలను,అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చిందని, సోషల్ మీడియా వేదికగా అనేక గ్రూప్ లు ఏర్పాటు చేసి అందులో కూడా వర్కింగ్ జర్నలిస్టులను భాగస్వామ్యం చేసి,ఇక్కడ జర్నలిస్టులే లేని ప్రచురితం కాని ఆన్లైన్ పత్రికలకు అధికారులపై తప్పుడు సమాచారం ఇస్తూ స్వప్రయోజనాల కోసం జిల్లా అధికారులను,మండల స్థాయి,గ్రామ స్థాయి వరకూ ఎవరినీ వదలకుండా ఆర్థికంగా, సామాజికంగా బ్లాక్ మెయిల్ చేస్తూ గ్రూప్ లలో తప్పుడు ప్రచారం చేస్తూ ఏదోఒక విధంగా లబ్ది పొందుతూ జర్నలిస్టు విలువలను దిగజార్చుతూ పబ్బం గడుపుతున్న కొంతమంది

ఆర్ఎంపీలు కేబుల్ ఆపరేటర్లు ఆటో డ్రైవర్లు డోర్నకల్ యువజన నాయకులు రెండు జిల్లాల ఖమ్మం మహబూబాబాద్, స్టాఫ్ రిపోర్టర్ ఐడి కార్డు తీసుకుని కోళ్ల ఫారాల్లో దందాకు పాల్పడుతున్నారు కొంతమంది నఖిలీలపై వారి క్రిమినల్ నేపథ్యంపై పూర్తి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ రాంనాథ్ కేకన్ గారిని కలసి వినతిపత్రం సమర్పించిన జిల్లా జర్నలిస్టులు.

# అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే



నర్సాపూర్ అక్టోబర్ 11 (వుదయం ప్రతినిధి ) మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా హైదరాబాద్ పట్టణంలోని తెలంగాణ భవన్లో పేద ముస్లిం విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టడీ మెటీరియల్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర వివిధ నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యే లు ఎంఎల్సీ లు బీఆర్ఎస్ రాష్ట్ర స్థాయి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ధర్మపురి నూతన ఎంఈఓ బాధ్యతలు స్వీకరించిన సీతాలక్ష్మి



ధర్మపురి నవంబర్ 11(వుదయం విలేకరి): ధర్మపురి మండల విద్యాధికారిగా సీతాలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం జడ్పిహెచ్ఎస్ దోనూర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీతాలక్ష్మి ధర్మపురి మండల నూతన విద్యాశాఖ అధికాగా నియమితులయ్యారు. మండల రిసోర్స్ కాంప్లెక్స్ భవనంలో సీతాలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కార్యాలయంలోని ఉద్యోగులు అందరూ సక్రమంగా నిబద్ధతతో మండల విద్యాభివృద్ధి కి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లు శ్రీనివాస్,రాజ్ కుమార్,సత్యానా రాయణ,ఎంఐఎస్ వనిత , ఐఈఆర్పి లు,సిసిఓ శోభ, సప్న, లక్ష్మి, మల్లేష్ పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రధాన పాత్ర పోషించాలి

**ఏ ఈ ఓ లు తప్పనిసరిగా వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ధాన్యం సేకరణ పై వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు**



నల్లగొండ నవంబర్ 11(వుదయం ప్రతినిధి): వానకాలం ధాన్యం సేకరణలో వ్యవసాయ విస్తరణ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఉదయాదిత్య భవన్ లో ధాన్యం సేకరణ పై నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏ ఈ ఓ లు తప్పనిసరిగా వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.

దాన్యం కొనుగోలును ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులకు సహకరించాలని, నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే సరైన తేమశాతంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ఇటు రైతులను, అటు కేంద్రం నిర్వాహకులను అప్రమత్తం చేయడమే కాకుండా ,టార్పాలిన్లు, తూకం యంత్రాలు, అన్ని సిద్ధంగా ఉండేలా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని, ధాన్యం సేకరణ పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆమె తెలిపారు. సన్న రకం ధాన్యాన్ని నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన క్యాలిపర్స్ పై వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో అదరపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ,తదితరులు పాల్గొన్నారు.

# సీకేఎం హాస్పిటల్ ను తనిఖీ చేసిన మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఆర్వి కర్ణన్



వరంగల్, నవంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : ఆర్కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ ఆర్వి కర్ణన్ సి కె ఎమ్ హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ చేసినారు తన వెంట వరంగల్ హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ బి సాంబశివరావు ,డాక్టర్ అప్పయ్య ,సి కె ఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ పర్యవేక్షించారు .కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ ఆర్వి కర్ణం ఐఏఎస్ గారు మాట్లాడుతూ సీకేఎం హాస్పిటల్లో ఎక్కువమంది పీజీ డాక్టర్లు ఉన్నారు కాబట్టి ఇన్స్టిట్యూషనల్ డెలివరీస్ ఎక్కువ పెంచాలని, పరిసరాల పరిశుభ్రతను సక్రమంగా నిర్వహించాలని ,మాతా శిశు సంరక్షణ కొరకు ప్రభుత్వము అందిస్తున్న సేవలు ప్రజలకు అందించాలని, ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే హాస్పిటల్ అభివృద్ధి కమిటీ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్, కలెక్టరేట్ మెజిస్ట్రేట్ వరంగల్ గార్ల సమన్వయంతో పరిష్కరించి ఉన్నతమైన సేవలు అందించి మాత శిశు మరణాలు లేకుండా చూడాలని తెలిపినారు, ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్ సింగ్, సీకేఎం హాస్పిటల్ ఆర్ ఎం ఓ, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



నల్లగొండ నవంబర్ 11(వుదయం ప్రతినిధి): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# కార్తీక సోమవారం ఆకాశదీపాలంకరణ.

**పోతరాజు కరుణాకర్ కవిత దంపతులు.**



ఖానాపురం నవంబర్ 11 వుదయం ప్రతినిధి.మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని శివరామక్షేత్ర ఆలయంలోని కార్తీక మాసంలో సోమవారాన్ని పురస్కరించుకొని ఆకాశదీపాలంకరణ సేవలో గ్రామానికి చెందిన పోతరాజు కరుణాకర్ కవిత దంపతులు పాల్గొని ఆకాశదీపాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు సభ్యులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత యంత్రాల యజమానులకు డ్రైవర్లకు రైతులకు అవగాహన.

## తాహసిల్దార్ పీ కిరణ్ కుమార్.





ఖానాపురం నవంబర్ 11 వుదయం ప్రతినిది.ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యంను వరి కోత యంత్రాల ద్వారా వరి ధాన్యమును కోసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వరి కోత యంత్రాల యజమానులకు డ్రైవర్లకు రైతులకు తాహసిల్దార్ పీ కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారుల సమక్షంలో తహసిల్దారు ఆధ్వర్యంలో వరి కోత యంత్రముల యజమానులకు డ్రైవర్లకు రైతులకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రములకు రైతుల వరి ధాన్యం తీసుకురావాల్సిన నాణ్యత ప్రమాణాలకుఅనుగుణంగా వరి ధాన్యము సేకరించుట కొరకు వరి పొలాలను యంత్రాల ద్వారా కోసేటప్పుడు యంత్రముల యజమానులు డ్రైవర్లు తీసుకోవలసిన నియమ నిబంధనల జాగ్రత్తలపై తాహసిల్దార్ అవగాహన కల్పించారు. అలాగే రైతులు వరి యంత్రాల ద్వారా వరి కోసేటప్పుడు పంట పొలం వద్దనే ఉండాలని తెలుపుతూ, యంత్రాల ద్వారా వరి కోసేటప్పుడు రైతులు జాగ్రత్తగా ధాన్యమును పరిశీలించాలని ధాన్యంలో చెత్తాచెదారం పొల్లు రాకుండా యంత్ర యజమానికి డ్రైవర్ కు ఎప్పటికప్పుడు రైతు తెలియపరుస్తుండాలని తహసిల్దార్ రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల ఏవో భోగ శ్రీనివాస్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతు యంత్రం ద్వారా వరి పంటను కోసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పైన పేర్కొన నియమనిబంధనలు తప్పక పాటించాలని రైతులకు తెలుపుతూ, ఇట్టి నిబంధనలను రైతులు యంత్రాల ద్వారా వరి కోసేటప్పుడు పాటిస్తే కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాలసీన అవసరం ఉండదని ఏవో రైతులకు తెలిపారు. అనంతరం ఏవో క్షేత్రస్థాయిలో వరి పంటలను కోసే యంత్రాల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, రైతులు మరి రామస్వామి, గంగాపురం అనిల్ యంత్ర యజమానులు డ్రైవర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలి: సిపిఐ



కుకునూర్ పల్లి నవంబర్ 11/వుదయం:సిద్దిపేట జిల్లాలో నిర్మించిన మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు రావల్సిన పరిహారం వెంటనే అందజేయాలని నేడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాసితులకు రావల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు, డబుల్ బెడ్రూం ఇల్లు రిజిస్ట్రేషన్ మరియు ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి సమస్యలను గురించి కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. నిర్వాసితులను గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు స్మశాన వాటిక నిర్మాణం చేపట్టలేదని, వెంటనే స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే మల్లన్న సాగర్ నిర్వాసితులకు రావల్సిన పరిహారాలను చెల్లించని యెడల కలెక్టర్ కార్యాలయంలో ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సజ్జని కుమారి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు గూడెం పద్మా, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ మరియు మల్లన్న సాగర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# టేకుమట్ల మండల కేంద్రానికి బస్ సర్వీస్ లను పెంచాలి .



భూపాలపల్లి ,నవంబర్11(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి నూతనంగా విచ్చేసినటువంటి డిపో మేనేజర్ ని భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి,స్వాగతం తెలియజేసి టేకుమట్ల మండల కేంద్రానికి బస్సు సర్వీసులను పెంచాలని వినతి పత్రం అందజేయడం జరిగింది...అనంతరం ఎమ్మార్పీఎస్ టి ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగమాట్లాడుతూ....టేకుమట్ల మండల కేంద్రం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రావాలంటే సరియైన టైములో బస్సు సర్వీసులు లేక సాధారణ ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు..సమయానికి బస్సు సర్వీసులు లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు...తద్వారా ఆర్థికంగా కూడా సామాన్య ప్రజానీకం నష్టపోవడమే కాకుండా వారి యొక్క సమయాన్ని కూడా కోల్పోతున్నారు..ఇటువంటి అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకొని టేకుమట్ల మండల కేంద్రానికి రోజుకి 4 ట్రిప్పులు బస్సు సర్వీసులను నడపాలని డిపో మేనేజర్ కి వివరించడం జరిగింది..ఈ కార్యక్ర మం లో భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పెండెల దేవరాజ్ మాదిగ,, జిల్లా కార్యదర్శి బచ్చుల చిరంజీవి మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగలు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మెదక్, ( 2024 నవంబర్ 11 వుదయం ప్రతినిధి : సోమవారం పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో కుటుంబ సమాచార సేకరణ సర్వే ప్రక్రియను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికల రూపకల్పనకు జరుగుతున్న సర్వేలో ఎన్యూమరేటర్లు సేకరించిన డేటా ఎంట్రీ పగడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వే మెటీరియల్ పటిష్ఠ భద్రతకై ట్రంక్ పెట్టెల్లో భద్రపరచాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ నమోదు చాలా సీక్రెట్ గా జరగాలని, నమోదు చేసే సమయంలో ఇతరులను అనుమతించొద్దని పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. సర్వేటైం బాండ్ ప్రోగ్రామని వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమగ్రాభివృద్ధికి తొలి మెట్టు అని, దీని ద్వారా అరులైన ప్రజలకు ఏది అవసరమో, ఎలా అమలు చేయాలనే అంశాలపై ప్రణాళికలు రూపకల్పన జరుగుతుందని అన్నారు. ప్రణాళికలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ప్రజలు సర్వే సిబ్బందికి కుటుంబ సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో కుటుం బాల వారీగా ప్రజల ఆర్థిక స్థితిగతులు తదితర అంశాలన్నింటినీ సమగ్రంగా సేకరించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎంతో ఆలోచన చేసి ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు తెలిపారు. జిల్లా తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ముమ్మరంగా సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణ తీరును సూపర్ వైజర్లు, మండల నోడల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారి పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ రోజుకు పది ఇళ్లను సర్వే చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఎన్యుమరేటరుకు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా సర్వే కిట్లు అందించామని బుక్ లెట్ లో ఇచ్చిన కోడ్స్ నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా వ్రాయాలని సూచించారు. రోజువారీగా జరిగిన సర్వే వివరాలను ఎంపీడీఓ కార్యాలయంలో అప్లైన్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి మండలానికి అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన వివరాలను ఇతరులెవరికీ ఇవ్వమని, ఆధారాలు చూపించాలని, ఎన్యుమరేటర్లు ప్రజలు పట్ల భాధ్యతగా వ్యవహరిస్తారని ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారమందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# వరి పంట కోత సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



మెదక్, ( 2024 నవంబర్ 11 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండల వ్యాప్తంగా 60 శాతం వరి పంట కోతలు పూర్తి... అయినవని పంట కోసే సమయంలో రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లయితే నాణ్యమైన పంట దిగుబడిలను పొందే అవకాశం ఉందని రామాయపేట ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు. రామాయంపేట మండలం దంతేపల్లి తీన్ నెంబర్ తండా జమ్ల తాండ పరిధిలో జరుగుతున్నటువంటి వరి కోతలను పరిశీలించారు. ఈ సందర్భంగా హార్వెస్టర్ ద్వారా వరికోసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి పక్వానికి వచ్చిన వారిని మాత్రమే కోయాలని హార్వెస్టర్ యొక్క వేగాన్ని 18 నుండి 19 ఆర్పీయం ఉండే విధంగా చూసుకోవాలని, హార్వెస్టర్ లోని బ్లోయర్ను(గాలి ఊదే పరికరం) ఆన్ లో ఉండాలి, గేర్ సెట్టింగును ఏ 2 నుండి బి 1 కు సర్దుబాటు చేయాలి ఈ విషయాలను రైతులు హార్వెస్టర్ యజమానులకు డ్రైవర్లకు పంట కోత ముందే సూచించినట్లయితే నాణ్యమైన వరి ధాన్యం కోసే అవకాశం ఉంది అదే విధంగా హార్వెస్టర్ పొలంలో తిరిగేటప్పుడు కరెంటు తీగలకు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, ఏదైనా సూచనలను హార్వెస్టర్ డ్రైవర్ కు తెలియజేయాలనుకుంటే వరి కోసే ముందే తగు సూచనలు చేయాలి ఎందుకంటే హార్వెస్టర్ శబ్దానికి డ్రైవర్ కు సరిగా వినపడే అవకాశం ఉండదు హార్వెస్టర్ కు 10 నుంచి 15 మీటర్ల దూరంలో మాత్రమే రైతులు ఉండాలి లేనట్లయితే ప్రమాదాలకు లోన అయ్యే అవకాశం ఉంది హార్వెస్టర్ వెళ్లడానికి ముందుగానే తగు దారి ని సూచించుకొని హార్వెస్టర్ సులభంగా పొలం లో తిరిగే విధంగా ఎత్తులు వంపులు లేకుండా సరి చేసుకోవాలి కోసిన దాన్ని తగు జాగ్రత్తలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఆరబెట్టుకోవాలి రోడ్ల పై ఆరబెట్టడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది కావున రైతులు ఈ జాగ్రత్తలు పాటించి వరి ధాన్యాన్ని పంటకోత చేయాలని రైతులకు సూచించారు.

# బదిలీపై వెళ్తున్న ఏ ఈ కి సన్మానం



మెదక్, ( 2024 నవంబర్ 11 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఏ ఈ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సాయిరాం రెడ్డి ని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ శాలువాతో సన్మానించారు. నూతన ఏ ఈ గా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కు మున్సిపల్ చైర్మన్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వైకుంఠ రథం ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



మెదక్, ( 2024 నవంబర్ 11 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపల్ కార్యాలయం నందు నూతన వైకుంఠ రథం ను మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామాయంపేట పట్టణ ప్రజలకు ఉచితంగా వాడుకోవడానికి వైకుంఠ రథం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో వైకుంఠ రథం ఏర్పాటు చేశామని తెలిపారు. ఇట్టి అవకాశానికి ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సింగరేణి సంస్థలు కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగుల క్యాజువల్ లీవులను వెంటనే అమలు చేయాలి

**సింగరేణి సంస్థలో కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు సి.యల్( క్యాజువల్ లీవ్) మంజూరు కొరకు హెడ్ ఆఫీస్ నందు డైరెక్టర్ (పా) ను కలిసి మెమోరాండం ఇచ్చిన ఐఎన్టియుసి నాయకులు!**



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) సోమవారం రోజున హెడ్ ఆఫీస్ నందు డైరెక్టర్(పా) శ్రీ వెంకటేశ్వర రెడ్డి ను కలిసిన ఎన్టియుసి జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పీతాంబరావు, కొత్తగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్ క్యాజువల్ లీవ్ సి ఎల్ మంజూరు కొరకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. వీరికి కొత్త 2023 సంవత్సరం డిసెంబర్ నెలలో రిక్రూట్మెంట్ చేయడం జరిగింది, వారిని అనివార్య కారణాలవల్ల విధుల నిర్వహణను తాత్కాలికంగా ఆపి మరల 2024 ఫిబ్రవరి ఐదవ తేదీన విధులలోకి తీసుకోవడం జరిగింది వీరికి ఫిబ్రవరిలోనే 15 సిక్ లీవులు మంజూరు చేయడం జరిగింది, కానీ క్యాజువల్ లీవులు 11 జమ కాలేదు. ఉద్యోగులకు జనవరి ఫిబ్రవరి నెలలో నియమించబడినట్లయితే వారికి క్యాజువల్ లీవ్ 11 జమ కావాలి, కానీ అలా జరగలేదు, వీరు ఫిబ్రవరి నెలలో నియమించబడిన కూడా వీరికి సి ఎల్ లీవులు సాంక్షన్ కాలేదు, కావున రావలసిన 11 క్యాజువల్ లీవులను వెంటనే జమ చేయగల రని ఐఎన్టియుసి ద్వారా డైరెక్టర్ (పా) కు మెమొరండం ఇవ్వడం జరిగింది. వారితో పాటు సెంట్రల్ నాయకులు ఆల్బర్ట్, అభిషేక్, సురేందర్, సిహెచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో స్మశాన వాటిక లో అభివృద్ధి పనులు

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 11( వుదయం ప్రతినిధి):మండలం లిమైలారంలి గ్రామంలో ఎస్సీ కాలనీ వాసుల కోరిక మేరకు వారి స్మశాన వాటిక లో అభివృద్ధి పనులు అయిన ఒక బోరు, నీళ్ల సౌకర్యం, చెట్లు తీసి చదును చేసి, కంపౌండ్ ఫెన్సింగ్ తిప్పి చేసి ఇస్తానని హామీ ఇచ్చి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఎస్సార్ ఫౌండేషన్ తన సొంత ఖర్చులతో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ పి శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, పార్టీ ముఖ్య నాయకులు బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, కోలా సంపత్, ఎస్సి కాలనీ పెద్ద మనుషులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 11 (వుదయం ప్రతినిధి ):మండలం పెర్కవేడు గ్రామంలోఅనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ చందూబి భర్త రాజ్ మహ్మద్ ను బిఆర్ఎస్ జిల్లా నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు,మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల మహేందర్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, వీరాస్వామి, ఆకుల సమ్మయ్య, భాషబోయిన సుధాకర్, కోలా సంపత్, గబ్బేట యాకయ్య, అంజాద్ పాషా, ఎండీ రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# పదవ జోనల్ స్థాయి క్రీడా సంబరాల ప్రారంభోత్సవం

## అదనపు కలెక్టర్ ఎం విజయలక్ష్మి



రాయపర్తి నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పదవ జోనల్ స్థాయి క్రీడా పోటీలు అంగరంగ వైభవంగా రాయపర్తి గురుకుల ప్రాంగణంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ ఎం విజయలక్ష్మి హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆడపిల్లలు ఏ రంగంలోనైనా మేటిగా, తమకు తామే సాటిగా, ఆకాశమే హద్దుగా దూసుకుపోతారనే అంశాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు చేసిన స్వాగత నృత్యం చూపరులను కట్టిపడేసింది. అత్యద్భుతమైన మార్చ్ ఫాస్ట్ ద్వారా 14 కళాశాలల విద్యార్థులు ముఖ్యఅతిథికి వందనం సమర్పించారు. అన్ని కళాశాల పీడీలు మరియు పిఏటిలు తాము సైతం అన్నట్లుగా మార్చ్ ఫాస్ట్ లో పాల్గొని అందర్నీ ఉత్సాహపరిచారు. లెజియమ్స్ ద్వారా చిన్నారులు ప్రదర్శించిన అద్భుత విన్యాసాలు చూసిన వారందరూ మైమరచిపోయారు. బ్యాండ్ పార్టీ విన్యాసాలు చూపరులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తాయి. చిన్నారులు వేసిన పెయింటింగ్స్ ను జ్ఞాపికలుగా ఇవ్వడం పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. రాయపర్తి టీం ను డి సి ఓ లను సోషల్ వెల్ఫేర్ సంస్థను విశేషంగా కొనియాడారు. కార్యక్రమాన్ని అద్భుతంగా తీర్చిదిద్దినందుకు కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ సందర్భంగానే గత సంవత్సరం స్కూల్ సాధించిన విజయాలను ప్రిన్సిపల్ ఎస్. సరిత వివరించారు. మల్టీ జోనల్ ఆఫీసర్ శ్రీమతి అలివేలు ప్రసంగిస్తూ ఆటగాళ్లందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని, గెలుపు ఓటములు ఆటలో సహజమని, గెలవాల్సింది ఆటనే కానీ ఆటగాళ్లు కాదని అందరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. హనుమకొండ డిసిఓ ఉమామహేశ్వరి క్రీడాకారులను ఉత్సాహపరిచే విధంగా ప్రసంగించారు. వరంగల్ డిసిఓ అపర్ణ మాట్లాడుతూ ముందుగా డైట్ చార్జీలు పెంచినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసి ఆట ఎంత బాగా ఆడామన్నదే ముఖ్యమని, ఆటలో గెలిచినా,ఓడినా మేటిగా ఆడిన క్రీడాకారుల యొక్క ప్రతిభ అందరి హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపారు. క్రీడాజ్యోతిని వెలిగించి జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించినట్లు ప్రకటించి హ్యాండ్ బాల్ మ్యాచ్ ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బెలూన్స్ వదిలి,బాణాసంచా కాల్చి అందరి హర్షద్వానాల మధ్య క్రీడోత్సవాలు ప్రారంభమైనట్లుగా ప్రకటించారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

లక్షెట్టిపేట నవంబర్ 11: (వుదయం ప్రతినిధి):-పట్టణంలోని సి ఎస్ ఐ రైడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్. డేవిడ్ పాల్ మాట్లాడుతూ... స్వాతంత్ర భారతదేశంలో తొలి విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి అయ్యారు.. ఇతని జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవన్ని నిర్వహిస్తారని తెలిపారు.. పాఠశాలలోని విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలలో ఉండాలని తెలిపారు.

. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం



చెన్నరావుపేట నవంబర్. 11. ( వుదయం న్యూస్ (ప్రతినిధి)

ఈరోజు అమీనాబాద్ సహకార సంఘం పరిధిలోని అమీనాబాద్ పాపయ్యపేట ఎల్లాయి గూడెం తిమ్మరాయుని పహాడ గొల్ల బామ్ తండా సెంటర్లో సంఘ చైర్మన్ ముర హరి రవి,మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్ మరియు జెడ్పిటిసి పత్తి నాయక్ ప్రారంభించారు సంఘ చైర్మన్ మురహారి రవి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన విధంగా శాతం మరియు ధాన్యం మిషన్ల ద్వారా కటింగ్ చేస్తున్నప్పుడు ఆర్పిఎం 19 20 పెట్టి కోయాలన్నారు దీని వలన జల్లెడలో పట్టడం తప్పుతుందన్నారు కావున ప్రభుత్వం ఇచ్చే 500 బోనసులు ప్రతి ఒక రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జాటోత్ స్వామి అమీనాబాద్ మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు ఎల్లాయి గూడెం మాజీ ఎంపీటీసీ వెంకన్న, కనకమల్లు ,అమీనాబాద్ మండల యూత్ ప్రెసిడెంట్ బండి హరీష్ పాపాయిపేట కంచ ప్రభాకర్ భూక్య భాస్కర్ అమీర్ నాయకులు బుర్ర సుదర్శన్, గుర్రం రవి, భాను దేవ్ సింగ్ తదితరులు ఉన్నారు తిమ్మరాయనీ పహాడ్ ఏటకూర జయరాజ్ పూలు డార్లయ రాజారాం థామస్య రాయన్న సతీషు, గొల్ల భామ తండా , మాజీ ఎంపీటీసీ ధారావత్ బద్రు, గుగులోతు లాలు, బాలు తదితరులు ఉన్నారు వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య డైరెక్టర్స్ మొగిలి వెంకట్ రెడ్డి అనుముల రవి మల్లాడి వీరారెడ్డి అలువాల శాంతమ్మ , భూక్య హుస్సేన్ మాదారపు నరసయ్య దొంతర బోయిన కొమ్మలు బండి స్వరూప మల్లయ్య ముసుకు ఐలయ్య, గడ్డల స్వరూప మల్లయ్య అనుమల ఏకాంతం సంఘ సీఈవో ఏవో గోపాల్ రెడ్డి ఏఈఓ కిరణ్ మై కళ్యాణి తిరుపతి సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నరావుపెట. నవంబర్ 11 ( వుదయం న్యూస్ (ప్రతినిధి)
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు సోమవారం రోజున పంపిణీ చేశారు..చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన మంద వీర లక్ష్మీ గట్ల కుమారస్వామి లు అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు...ఈ మేరకు వారి కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 44500/-రూపాయలు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్ చేవ్వ వెంకన్న కొల విజయ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఎం సి పి ఐ ( యు ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్**



చెన్నరావుపెట. నవంబర్ 11 ( వుదయం న్యూస్ ప్రతినిధి )
చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ భూమి లో ఉన్నటువంటి బస్టాండ్ స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసీ పిఐ ( యు ) వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు . ఈ మేరకు 11-11- 2024 రోజున చెన్నారావుపేట తహాశీల్దార్ కు ఎం సి పి ఐ ( యు ) ఆధ్వర్యంలోవినతిపత్రం అందజేశారు .అనంతరం కామ్రేడ్ రమేష్ మాట్లాడుతూ తప్పుడు రికార్డులు సృష్టించి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న కొమరవెల్లి సాత్విక్ అనే వ్యక్తి ,వీరికి వారసత్వంగా ఇతరుల నుంచి కొనుగోలు చేసిన భూమితో పాటు ప్రభుత్వ భూమిని సైతం ఆక్రమించుకొని నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి పక్కన ఉన్న కొమురవెల్లి సంపత్ కుమార్ భూమికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి ప్రజల అవసరాల కోసం ఏర్పాటుచేసిన తాగునీటి భావి ,ని మిగతా ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మించడం దారుణం అన్నారు . అట్టి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ,ప్రజలకు ఆ భూమిని ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ ( యు ) చెన్నారావుపేట మండల బాధ్యులు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి పాల్గొన్నారు

# అయ్యప్ప దేవస్థానం నూతన కమిటీని సన్మానించిన రానా ప్రతాప్ రెడ్డి.



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 11.
నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సైప సురేష్ మరియు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చింతల కమలాకర్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శాలువా కప్పి సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడే వ్యక్తికి సమాజంలో గుర్తింపు ఉంటుందని నర్సంపేటలో ప్రధానమైన ఆలయాల్లో ఒకటైన అయ్యప్ప స్వామి ఆలయానికి పైసా సురేష్ అధ్యక్షుడు కావడం తన కష్టానికి తన నిరాడంబరతకు తన నీతి నిజాయితీకి నిదర్శమని కొనియాడారు. సమాజంలో మరెన్నో ఉన్నతమైన సేవలు సమాజానికి అందించాలని మనస్ఫూర్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాదం రంజిత్, గండు నవీన్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, నియోజకవ్గ స్థాయి నాయకులు, పట్టణ నాయకులు, సీనియర్ నాయకులు, యువ మోర్చ నాయకులు, తదితరులకు పాల్గొన్నారు.

# ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు...

-డాక్టర్ మనిషా పటేల్



మెట్ పల్లి నవంబర్ 11 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం పశువైద్య పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్య అధికారిణి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు ఇది వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఈ టీకా వల్ల పాల ఉత్పత్తి తగ్గడం గర్భ స్రావం జరగవని ఇలాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం తో నిర్వహిస్తున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమమాన్ని అందరు వినియోగించుకుని వ్యాధి నిర్మూలనకు సహాయపడాలని మనీషా పటేల్ కోరారు కావున పాడి రైతులు గేదెలు ఆవులు ఎద్దులు 3 నెలల పైబడిన దూడలకు టీకా తప్పకుండ వేయించి వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు ఈకార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది మురళి రమణయ్య సబర్డినేట్
చిరంజన్ మోహన్ పాడి రైతులు పాల్గొన్నారు

# ఆశా లకు 18,000 వేతనం ఇవ్వాలి-ఉద్యోగ భద్రత కల్పించాలి

**-బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు.**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 11.
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశాలకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (బి ఆర్ టి యు అనుబంధ) సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత మాట్లాడుతూ ఆశాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెట్టి చాకిరి చేపించుకుంటుందని పల్స్ పోలియో, లెప్రసీ సర్వే, టీబి సర్వే, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అనేక సర్వేలను నిర్వహించుటకు రోజుల తరబడి ట్రైనింగ్ ఇచ్చి సర్వేలు చేస్తున్న పనులు చేయించుకొని ఇప్పటికీ ఒక రూపాయి ఇవ్వలేదని అన్నారు. ఏఎంసి టార్గెట్ల పేరుతో ఆశలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏఎన్ఎం జీఎన్ఎం పోస్టుల భర్తీలో ఆశలకు వెయిటేజీ మార్కులు ఇవ్వాలని ఆశాలందరికీ హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని గతంలో ఆశలకి మొబైల్స్ ఇచ్చారని అవి పూర్తిగా పనిచేయడం లేదు కాబట్టి వాటి స్థానంలో కొత్త మొబైల్స్ ఇవ్వాలని ఆశలకి నాణ్యమైన యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు మంజుల వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య మహేశ్వరి సంధ్య అనిత మాధవి మధులత సాలమ్మ జ్యోతి రమ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ...

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**







కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) సోమవారం జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్ సారంగాపూర్ మండలంలోని పెంబట్ల రంగపేట్ గ్రామాల్లో రాయికల్ మండకం తట్లవాయి జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామాలలో పాటు చలిగల్ ఏఎంసీ మార్కెటింగ్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు ధాన్యము కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూము వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తూకం వేస్తున్న ధాన్యం బస్తాలను స్వయంగా పరిశీలించారు తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ఎమ్మార్వో డిఆర్డిఓ రఘు వరుణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న గోపాల్ రెడ్డి



కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం కోనరావుపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మారు జనార్దన్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కోడిపేల్లి గోపాల్ రెడ్డి తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డికి సన్మానం...






కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ ముత్యాల రెడ్డి అన్నమయ్య ఆసుపత్రి అధినేత ఐఎంఏ తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా రెండవసారి గెలుపొందిన సందర్భంగా జగిత్యాల కోరుట్ల మెట్పల్లి పట్టణాలకు చెందిన మార్కెటింగ్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ వెంకటరెడ్డిని కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా మార్కెటింగ్ కమిటీ సభ్యులు అండగా నిలవాలని ఆయన కోరగా తప్పకుండా ఏ సమస్య వచ్చినా మార్కెటింగ్ సభ్యులకు అండగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోరువంతులు సురేందర్ మోర్తాడ్ శ్రీనివాస్ ఆరె గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ ఎందుకోసం ఈ పాదయాత్ర...

**-ఉనికిని కాపాడుకోవడం కోసమే పాదయాత్రనా...**
**-ప్రభుత్వ చేపట్టే అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనా...**



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) రైతుబంధు రైతు బీమా రైతు రుణమాఫీ అంటూ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాదయాత్ర చేపట్టడం విడ్డురంగా ఉందని రైతులను పక్క త్రోవ పట్టించి లబ్ది పొందేందుకే పాదయాత్ర తప్ప రైతులకు మేలు చేసేందుకు కాదని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఈ సందర్భంగా సోమవారం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాడు తెలంగాణ మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని గడిచిన పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు తెలంగాణ చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల కుటుంబానిదేనన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట విద్యాసాగర్ రావు 100 రోజుల్లోనే ముత్యంపేట చక్కర కర్మాగారాన్ని తెరిపిస్తానని లేదంటే గేటుకి ఉరివేసుకుంటానని చెప్పి మాట తప్పిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అని అలా మాట ఇచ్చి తప్పడం కేవలం కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు గత ప్రభుత్వ హయంలో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కి ధర్నా చెపడితే పైంట్లు వేసుకున్న విల్లు రైతులే కాదని ఎద్దవా చేసిన మాట మరిచారా అని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో వచ్చిన హామీ ప్రకారం ముత్యంపేట చక్కర కర్మాగారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ కర్మాగారాన్ని సందర్శించడం కూడా జరిగిందని త్వరలోనే నిధులు మంజూరు చేసి కర్మాగారాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు 18 వేల కోట్ల రుణమాఫీ కూడా చేపట్టడం జరిగిందని త్వరలోనే అర్హులైన రైతులందరికీ తప్పకుండా రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగిందన్నారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే అది కేవలం స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు కే హయాంలోనే జరిగిందని కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి జువ్వడి రత్నాకర్ రావు అని అన్నారు గడిచిన పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతొందన్నారు జిల్లాలో అర్హులైన రైతులు 1కోటి 38 లక్షల 142 మంది ఉండగా మూడు మూడు విడితలలో 72 వేల 116 మంది 568 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని అందలో కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం రైతులు 37,635 ఇప్పటివరకు 121.61 కోట్లతో 14,858 మంది రైతులు లబ్ధిపొందారన్నారు సాంకేతిక కారణాలవల్ల 4161 మంది ఉన్నారని వాటి పరిష్కారం కోసం కలెక్టర్కు ప్రిన్సిపాల్ సెక్రటరీ లేక రాయడం జరిగిందన్నారు రేషన్ కార్డు అరుపులు కానీ కుటుంబాలను గుర్తించే 11వేల కుటుంబాలకు ఫ్యామిలీ గ్రూపింగ్ చేయబడిందన్నారు రెండు లక్షల పైబడి రుణాలు ఉన్న రైతు జిల్లాలో 50వేల 119 మంది ఉండగా త్వరలోనే రెండు లక్షల పైబడి ఉన్న రైతులకు రెండు లక్షల పై ఉన్న మొత్తాన్ని చెల్లించిన తర్వాత రుణమాఫీ జరుగుతుందన్నారు జగిత్యాల జిల్లాలను కోరుట్ల వేములవాడ జగిత్యాల జిల్లాలలో 1లక్షల 38 వేల 142 అందు రైతులు ఉండగా 1లక్ష 23 వేల 26 మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేయడమే తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు ఈసమావేశంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణ్ జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎండీ నయీం గంధం గంగాధర్ రహీం నాయకులు పుప్పాల ప్రభాకర్ బద్ది మురళీధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత చిలివెరీ విజయ్ ఏంబరి సత్యనారాయన పీసరి అశోక్ వసీం తెడ్డు విజయ్ కుమార్ చిట్యాల లక్ష్మి నారాయణ దామ కొండయ్య మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ఎడ్ల రమేష్ పసుల కృష్ణప్రసాద్ దశరథం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పల్లపు రాజు పడాల లచ్చన్న అయూబ్ వాజీద్ జక్కుల రాజాం బీసీ సెల్ అధ్యక్షులు లింబాద్రి కిసాన్ సెల్ జిల్లా ఉ పాధ్యక్షులు శశింధర్ ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు దూడ రంజిత్ పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మగ్రిపల్లి జనార్ధన్ వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టిబాబు జాలిల్ కొక్కుల వెంకటేష్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సరికల నరేష్ పల్లపు అశోక్ తొట్ల మహేష్ సైదు గంగాధర్ అవునూరి కాశిరెడ్డి రాజు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఫోన్ రికవరీ బాధితునికి అందజేత...

**-సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్**




కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గజ్జల చంద్రశేఖర్ గత ఐదు నెలల క్రితం కోరుట్ల ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఫోన్ పోగొట్టుకున్నారు ఈ మేరకు వెంటనే కోరుట్ల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో ఈసీఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి సోమవారం బాధితునికి అప్పగించిన కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే సిఐఆర్ కోట్ల ద్వారా గుర్తించవచ్చునని తెలిపారు

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై రాళ్ల దాడి



వికారాబాద్ జిల్లా (వుదయం ప్రతినిధి ) జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి చేసిన లగ్ చర్ల గ్రామ రైతులు, వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగ్ చర్ల గ్రామ రైతుల పొలాలలో ఫార్మా కంపెనీ వద్దంటూ నినాదాలు చేస్తూ కలెక్టర్పై మరియు ప్రభుత్వ అధికారులపై దాడి చేసి కార్లను ధ్వంసం చేసిన భూ బాధితులు, గ్రామ ప్రజలు, కలెక్టర్ రుపై దాడికి నిరసనగా ఈరోజు ప్రభుత్వ తాసిల్దార్ ఆఫీసులో అన్ని మూసివేయడం జరిగింది. మంగళవారం కూడా మూసివేస్తారా తెరుస్తారా అనే విషయాలు తెలియాల్సి ఉంది వుదయం రిపోర్టర్ పరిగి నియోజకవర్గం.

# ఘనంగా స్వాగత దినోత్సవం.!



హనుమకొండ, నవంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కామర్స్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగత దినోత్సవం జరుపుకొన్నారు.. విద్రార్థులను ఉద్దేశించి డిపార్ట్మెంట్ హెడ్ లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి శాడా మాట్లాడుతూ కళాశాల లో ఉన్న సౌకర్యలను ఉపయోగించుకోవాలని కోరారు.. మంచిగా చదుకొని భవిషత్తులో మంచి ఉద్యోగం చేయాలనీ కోరారు.. ఈ కార్యక్రమం లో ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి ప్రసాద్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ సునీత, డాక్టర్ సాయి శరణ్, డాక్టర్ మయూరి, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొనుగోలు సెంటర్ల తనిఖీ...

**-అదనపు కలెక్టర్ బిఎస్ లత**







కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) సోమవారం జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకులు జరగకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు జగిత్యాల రూరల్ మండలంలోని జబితాపూర్ గొల్లపల్లి తిరుమలాపూర్ పిడి అగ్గిమల్ల ఐకెపి సెంటర్ లను సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు కలిసి సందర్శించారు

# ఇచ్చిన మాట తప్పినందుకా ప్రజలను మోసం చేసినందుకా..

**-ఎమ్మెల్యే ఎందుకు పాదయాత్ర...**
**-పాదయాత్ర చూసి సిగ్గు అనే పదానికి సిగ్గు...**
**-ప్రజలు అడుగుతున్న 8 ప్రశ్నలకు సమాధానం చెప్పండి..**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు**



కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో గల రైతు ఆధారిత పరిశ్రమ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మీ తండ్రి మాజీ ఎమ్మెల్యే మూసి వేయించడానికి కారణమైనందుకా కోరుట్ల నియోజకవర్గంలో పాటు మరో నాలుగు నియోజకవర్గ చెరుకు రైతుల జీవితాలతో చెలగాటం ఆడినందుకా మూసివేసిన ఫ్యాక్టరీని మళ్ళీ తెరిపిస్తా లేకపోతే ఫ్యాక్టరీ గేటుకు ఉరివేసుకుంటానని రైతులను నమ్మించి ఎన్నికల్లో గెలిచినందుకా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వేలాదిమందిని వారి కుటుంబాలను రోడ్డుపాలు చేసినందుకు ఎందుకోసం పాదయాత్ర చేస్తున్నారో చెప్పాలన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా తప్ప తాలూతీమ పేరుతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద క్వింటాలకు 8 కిలోల దోపిడీ చేయించి వరి రైతుల పొట్ట కొట్టి వందల కోట్లు దోపిడీ చేసినందుకా ఆ దోపిడీలో మీ వాటా లేదని ప్రమాణం చేసి పాదయాత్ర చేయండి గల్ఫ్ కార్మికులను గోదాముల్లో హమాలీ పని చేయవచ్చు వరి నాట్లకు కైకీలు పోవచ్చు గల్ఫ్ కు ఎందుకు పోవుడని లక్షల మంది గల్ఫ్ కార్మికులను వారి కుటుంబాలను అవమానపరిచినందుకా గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం ఇస్తానని ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులను 10 సంవత్సరాలు మోసగించినందుకా ఎందుకు ఈ పాదయాత్ర వంద్రికర్ల వాగు మీద వంతెన కట్టకముందే నిర్మాణం పూర్తయిందని ఎన్నికలకు నిస్స గుగ అపార్థం ఆడి ఓట్లు దండుకున్నందుకా అదే వంతెన ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషితో పూర్తి కావస్తుందని తెలుసుకోవడం కోసమా ఎన్నికలకు ముందు బడుగుల బలహీనవర్గాలు సుదూర ప్రాంతాల నుండి కోరుట్ల మెట్పల్లి కి వచ్చే రైతుల కోసం సంచార వ్యాపారం కోసం వచ్చే వారి కోసం ఐదు రూపాయలకే మీ జీవితకాలం భోజనం పెడతానని అన్న మీద ఒట్టు పెట్టి హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని ఎన్నికల తర్వాత నియోజకవర్గ ప్రజలకు మోసం చేసినందులక ఎందుకు ఈ పాదయాత్ర గత తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వక సర్పంచులను అప్పులపాలు చేసి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేసి సర్పంచుల ఆత్మహత్యలకు కారణమైనందుకా అందులో ముళారాంపూర్ సర్పంచ్ సుంచు సతీష్ మృతికి మీరు కారణం కాదా సిగ్గు లేకుండా పాత సర్పంచుల బిల్లుల కోసం ధర్నాలు చేపిస్తారా తాజా మాజీ సర్పంచులను క్షమాపణలు కోరి పాదయాత్ర చేయండి కోరుట్ల పట్టణంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చి మోసం చేసినందుకా ఎందుకు ఈ పాదయాత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు మీరు కేవలం మీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ఈ పాదయాత్ర చేస్తున్నారనేది నిజం. కోరుట్ల పాత మున్సిపాలిటీ ముందు మీరు ప్రారంభించిన అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద ముక్కు భూమికి రాసి కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పి ప్రజలను క్షమాపణలు కోరి మీరు ఏ యాత్ర అయినా చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు తెలిపారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలన

**-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



కోరుట్ల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు సోమవారం జగిత్యాల పట్టణంలో హౌసింగ్ బోర్డ్ రవీంద్రనాథ్ ఠాగూర్ కాలని లో సారంగాపూర్ మండలంలోని లక్మిదేవిపల్లి రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు ఈసందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు స్వయంగా సర్వే ప్రశ్నపత్యాన్ని వివరాలను నమోదు చేశారు అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు ఈకార్యక్రమంలో ఆర్డీవో మధుసుధన్ డిఆర్డిఓ రఘు వరుణ్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంబి సాంబయ్య అందించిన స్ఫూర్తితో ప్రజా పోరాటాలు ఉధృతం చేద్దాం

**- మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**
**- కర్రె బిక్షపతి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి**



హనుమకొండ, నవంబర్ 11(వుదయం జిల్లా ప్రతినిధి): దేశంలో నేడు నెలకొన్న అసమాన తలపై సామాజిక రుగ్మతలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని నేదునూరి జ్యోతి కర్రే బిక్షపతి పిలుపునిచ్చారు సోమవారం రోజున కొట్టేపాక రవి అధ్యక్షతన అంబి సాంబయ్య సంస్మరణ సభ దామర మండలం పెద్దాపురం గ్రామంలో జరిగినది సంస్మరణ సభకు అతిథులుగా హాజరైన నేదునూరి జ్యోతి కర్రే బిక్షపతి మాట్లాడుతూ అంబి సాంబయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన సాంబయ్య భారత కమ్యూనిస్టు పార్టీలో అతి కొద్ది కాలంలోనే క్రియాశీల నాయకునిగా ఎదిగి పార్టీ ఇచ్చిన అనేక పోరాటాలలో నిర్భయంగా పాల్గొన్న వీరుడు అంబి సాంబయ్య అని తెలిపారు ప్రజలపై పాలకవర్గాలు కొనసాగిస్తున్న దుర్మార్గమైనటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తాలని తెలిపారు స్వరాజ్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ నిరుపేదలైన దళిత బహుజనులకి నేటికీ నిలువ నీడ లేక నివాస స్థలాల కోసం నిరంతర పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు ఓగులాపురం గ్రామం శివారులో దళిత బహుజన నిరుపేదలకు నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించాలని చేసిన భూ పోరాటంలో అంబి సాంబయ్య చేసిన పోరాటం అందించిన స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు అసమానతలు కొనసాగినంత కాలం వివక్షత దోపిడీ, పీడన ఉన్నంతకాలం ఎర్రజెండా పోరాటాలు మరింత ఎరుపెక్కుతాయని వారు తెలిపారు పేదలకు నివాస స్థలాలు పక్కా గృహాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరేళ్ల రవి గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ శంకర్ దాడి రవి కుమారులు విద్యాసాగర్ రాజశేఖర్ భార్య సరోజన తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలకు ప్రతిపాదనలు అందజేయాలి

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 11(పుదయం ప్రతినిధి)అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు, నూతన భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యాస్పి రేషన్ లక్ష్యాల సాధనపై విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో అగ్రగామగా నిలిచి దేశానికి రోల్ మోడల్ గా ఉండాలని ఆయన సూచించారు. పారామీటర్స్ పై అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలకు ఏం కావాలో అధికారులకు సంపూర్ణమైనటువంటి అవగాహన ఉండాలని అట్టి నివేదికలను తనకు అందజేయాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండాలని గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుండే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ రిజిస్ట్రేషన్ చేయాలని తెలిపారు.

ఆరోగ్యవంతమైన బిడ్డ జన్మిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. చిన్నారుల గర్భిణీల బాలింతల వివరాలను నమోదు చేస్తూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. జిల్లాలో యాస్పిరేషన్ పారామీటర్లు 95 శాతంపైగా నమోదులు చేస్తున్నారని అభినందించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు చేపట్టాలో అధికారులు సూచనలు చేయాలని సూచించారు. చిన్నారులకు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు గణపురం మండలం చెల్పూర్ లో మిల్లెట్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహిస్తూ భూమిని బట్టి పంటలు సాగు చేపట్టేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపెట్టాలని తెలిపారు. సంప్రదాయ. పంటల సాగుకు స్వస్థి చెప్పి మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్పిడి విధానం ద్వారా మాత్రమే అధిక దిగుబడి వస్తుందని అన్నారు. గిరి వికాసం క్రింద 186 సర్వీసులు మంజూరు చేశామని అలాగే మరొక 136 సర్వీసులు మంజూరు చేయాల్సి ఉందని తక్షణ మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి పంట సాగుపై రైతులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అన్ని పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ వంటి సదుపాయాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పారామీటర్లు లక్ష్య సాధనలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇండికేటర్లు నూరు శాతం సాధించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 30 ఏళ్లు పైబడిన వాళ్లందరికీ మధుమేహ, బీపీ పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపడతున్నట్లు తెలిపారు. బిపి, మధుమేహ పరీక్షలు నిర్వహిస్తూ వారిని ఫాలోఅప్ చేస్తూ వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంబా కార్డులు జనరేట్ చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలుకు సన్నద్ధంగా ఉండాలి


## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 11(పుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలుకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని సెంటర్లను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బ్యానర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని సూచించే విధంగా అలాగే విడి విడిగా కేంద్రాలు ఏర్పాటుతో పాటు గుర్తించడానికి వీలుగా బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్యాబ్‌లలో వివరాలు నమోదులు చేయాలని డిఎంను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు ఉండేలా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సంఘానికి సంబంధించిన అన్ని సెంటర్లను యాప్ లో వెంటనే రిజిస్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏఈఓచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో...అల్వియోలీ



న్యుమోనియా అనేది ప్రపంచ వ్యాప్తంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాలకు కారణమైన అతి పెద్ద అంటువ్యాధి. దీనిని పిల్లలు మరియు పెద్దలు ఎదుర్కోవడానికి ప్రజలకి అవగాహన ఎంతో అవసరం. న్యూమోనియా మరియు ఇతర శ్వాస కోసం ఇన్ఫెక్షన్ల కారణంగా సంభవించే టోల్ తో పోరాడేందుకు ప్రధానంగా తక్కువ మరియు మధ్య ఆదాయ దేశాలను ప్రపంచవ్యాప్త చర్య కోసం పుష్కలమైన అవకాశాలను సృష్టించడం మరియు ప్రోత్సహించడం కూడా జరుగుతుంది. ఈ వ్యాధికి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించే దిశగా ప్రతి సంవత్సరం నవంబర్ 12న జరగబోయే కార్యక్రమాన్ని ప్రపంచ న్యూమోనియా దినోత్సవం అంటారు. దీనిని అల్వియోలీ అని కూడా అంటారు. న్యుమోనియా అనేది నివారించతగిన మరియు చికిత్స చేయగల అంటువ్యాధి. చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ ఐదు సంవత్సరాలు న్యూమోనియా మరియు శ్వాసకోశ కారణంగా మరణాల సంఖ్య బాగా పెరిగినట్టు సమాచారం. ప్రపంచ వ్యాప్తంగా 2019లో న్యూమోనియా కారణంగా 25 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్టు, అందులో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న వారు ఏడు లక్షల మంది పిల్లలు మరణించినట్లు రికార్డుల ప్రకారం సమాచారం. ఈ విధంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్ గురించి అవగాహన లేకపోవడం వల్ల వచ్చే నష్టాన్ని అరికట్టడానికి ఈ నివా నివారించగల అంటువ్యాధిని సమాజంలో అన్ని వర్గాలకు అందుబాటులో తెచ్చే అవకాశం సృష్టించడం కోసమే ఒక వేదికపై తీసుకురావడానికి ఈ ప్రపంచ న్యూమోనియా దినోత్సవం నిర్వహించబడుతుంది. కీలకమైన పాత్ర, నివారణ చర్యలు అందించడానికి మరియు సౌకర్యాన్ని కల్పించడానికి, ఈ అంటువ్యాధి నుండి ఎవరు ప్రాణాలు కోల్పోకుండా చూసుకోవడానికి వివిధ ప్రభుత్వం మరియు ప్రైవేటు సంస్థలను వారి స్థాయిలో ప్రచారాలు నిర్వహించే దానికి ఈరోజు ప్రోత్సహించబడ్డది. న్యూమోనియాకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచానికి వార్షిక నివేదిక అందిస్తుంది. పిల్లలు ప్రయోజనాల ప్రాతినిధ్యం వహిస్తున్న 100 కంటే ఎక్కువ సంస్థలు చైల్డ్ న్యూమోనియాకు వ్యతిరేకంగా గ్లోబల్ కూటమిగా 2009 నవంబర్ 12 న మొదటి ప్రపంచ నిర్మాణ దినోత్సవం నిర్వహించారు. ఎవరైనా న్యూమోనియా బారిన పడవచ్చు కానీ కొంతమందికి మాత్రమే ఎక్కువ ప్రమాదం ఉంటుంది. ఊపిరితిత్తుల వ్యాధి, గుండె జబ్బులు, మూత్రపిండాలు, లేదా కాలయ వ్యాధి, మధుమేహం, సికిల్ సెల్ వ్యాధి లేదా రోగ నిరోధక శక్తి బలహీనపరిచే అనారోగ్యాలతో సహా చిన్నపిల్లలు, వృద్ధులు మరియు కొన్ని దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితిలో బాధపడుతున్న వ్యక్తులకు నిమోనియాతో చాలా అనారోగ్యానికి గురవుతారు.

వ్యాధి లక్షణాలు

1). శ్వాస లేదా దగ్గు ఉన్నప్పుడు చాతి నొప్పి

2). మారిన మానసిక స్థితి

3). అలసట

4). జ్వరం లేదా చలి

5). వికారం, వాంతులు లేదా అతిసారం

6). ఊపిరి ఆడక పోవడం

నివారణ చర్యలు

వ్యాక్సినేషన్, సరైన పోషకాహారం, తల్లి పాలు, ఇవ్వడం మరియు ఇండోర్ వాయు కాలుష్యం మరియు పర్యావరణ తగ్గించడం ద్వారా న్యూమోనియం నివారించవచ్చు. చికిత్సనిమోనియా చికిత్సలో సాధారణంగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు యాంటీబయోటిక్స్, వైరల్ కారణాల కోసం యాంటీ వైరల్ మందులు మరియు ఆక్సిజన్ థెరపీ వంటి సహాయక సంరక్షణ ఉంటుంది. రికవరికి ముందస్తు రోగ నిర్ధారణ మరియు చికిత్స కీలకం. ప్రస్తుతం మనం జీవిస్తున్న జీవన విధానం చూస్తే ఎంత దారుణంగా ఉందో అందరూ గమనించవచ్చు. రోగం వచ్చాక ఏమి చేసినా లాభం ఉండదు అందుకు ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా సదస్సులు ఏర్పాటు చేయాలి. ఒక సారి ఇలాంటివి మనం శరీరంలోకి ప్రవేశించిన తర్వాత ఎంత రోగనిరోధక శక్తి పెరిగిన ఉపయోగం ఉండని పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కుటుంబంలో ఏదైనా జరిగిన కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఉన్నది. నయం చేయడానికి ఎన్నో పెద్ద పెద్ద ఆసుపత్రులు ఉన్న కానీ ఆర్థిక స్థితిగతులు లేని కుటుంబాల పరిస్థితి ఆలోచన చేయడానికే ఒక రకమైన విధంగా ఉంటుంది. అంటువ్యాధి సోకితే వారి పరిస్థితి దృష్టిలో పెట్టుకొని జీవనం సాగించాలని అభిప్రాయం.




# ఓపెన్ స్కూల్ పరీక్షల ఫలితాలు విడుదల



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 11(పుదయం ప్రతినిధి)03-10-2024 నుండి 09-10-2024 వరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వార నిర్వహించిన ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ (టాస్) సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షల ఫలితాలను విడుదల చేసి www.telanganaopenschool.org వెబ్సైట్లో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ సోమవారం ఒక ప్రకటన లో తెలియజేశారు. అభ్యర్థులు తమ ఫలితాలను వెబ్సైట్ www.telanganaopenschool.org నుంచి వీక్షించి డౌన్లోడ్ చేసుకోవచ్చునని, ఉత్తీర్ణత/ఫెయిల్ అయిన అభ్యర్థులకు ప్రింటెడ్ మెమోరాండం ఆఫ్ మార్కులను 25 రోజుల్లోగా సంబంధిత సంస్థలకు పంపిస్తారని, అభ్యర్థులు 14-11-2024 నుంచి తమ వెబ్ మెమోరాండం ఆఫ్ మార్కుల (పాస్/ఫెయిల్) కాపీని వెబ్సైట్ నుంచి పొందవచ్చునని, మెమోల్లో ఏవైనా తేడాలుంటే సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి/ ప్రధానోపాధ్యాయుడు/ ప్రిన్సిపాల్, ఏఐ కోఆర్డినేటర్ ద్వారా 30-11-2024 లోగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం దృష్టికి తీసుకురావాలన్నారు. దిద్దుబాట్ల కొరకు నిర్దేశిత తేదీ తరువాత ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలను అనుమతించరాదు. విలువైన జవాబు పత్రాల రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్, ఫొటోకాపీల నరఫరాకు నిర్ణీత రుసుం www.telanganaopenschool.org లేదా 'మీ-సేవ' ద్వారా నిర్ణీత తేదీల్లో చెల్లించాలి. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంకు ప్రత్యేక దరఖాస్తు ఫారం పంపాల్సిన అవసరం లేదని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి.!

## – రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య



హనుమకొండ, నవంబర్ 11(పుదయం జిల్లా ప్రతినిధి) : ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాలులో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలను చల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను అందజేశారు.

ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డిసిపిలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్ రెడ్డి, తిరుపతి, కిషోర్ కుమార్, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు.

ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలతను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. హసన్ పర్తి మండలం మునిపల్లి లో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 18వ తేదీన ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఎస్సీ ఎస్టీ కేసుల విషయంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో . ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను బట్టి స్టేషన్ బెయిల్ ఇవ్వాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూ వివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం 21 కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, జవహర్ లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.